6వ పాఠం ఆగష్టు 1-7

# అపరిమిత అవకాశములు

## సబ్బాతు మధ్యాహ్నము ఆగష్టు 1

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : 1కొరింథి 12:12; మత్తయి 3:16,17; 1కొరింథి 12:7; 1:4-9; మత్తయి 25:14-30.**

**కంఠతవచనం: "అయినను వీటన్నిటిని ఆ ఆత్మ యొక్కడే తన చిత్తము చొప్పున ప్రతి వానికి ప్రత్యేకముగా పంచియిచ్చుచు కార్యసిద్ధి కలుగజేయుచున్నాడు" (1కొరింథి 12:11).**

దేవుని కొరకు సాక్ష్యమివ్వమని ఆయన మనలను పిలుచుచున్నాడు (అపొ॥కా 1:8; యెషయా 43:10). సాక్ష్యమివ్వడమంటే ఏదో కొద్దిమందికి మాత్రమే ఒక ప్రత్యేకమైన ఆధ్యాత్మిక వరముగా ఇవ్వబడినది కాదు. సాక్ష్యమివ్వడమనునది ప్రతి క్రైస్తవునికి దైవ సంబంధమైన పిలుపైయున్నది.

దేవుని యెదుటకు మనలను పిలవడమును గూర్చి బైబిలు వేర్వేరు మాటలను ఉపయోగించెను. మనము "లోకమునకు వెలుగైయున్నాము" "క్రీస్తు కొరకు రాయబారులము" మరియు "రాజులైన యాజక సమూహమై" యున్నాము. (మత్తయి 5:14; 2కొరింథి 5:20; 1పేతురు 2:9) పరిచర్య చేయుటకును మరియు సాక్ష్యమిచ్చుటకును మనలను పిలిచిన ఇదే దేవుడు మనము నిర్వహించవలసిన విధులకు తగినట్లుగా మనలను తగిన పనిముట్లతో సిద్ధము చేస్తాడు. ప్రతి విశ్వాసికి ఆధ్యాత్మిక వరములను ఆయన అనుగ్రహిస్తాడు. దేవుడు అర్హతలున్న వారిని మాత్రమే పిలిచేవాడు కాదు. అయితే ఆయన ఎవరికైతే తన సేవలోనికి పిలుస్తాడో వారిని అర్హులనుగా తీర్చిదిద్దును. ఎవరైతే ఆయనను నమ్ముదురో వారందరికి ఉచితముగా రక్షణ అనుగ్రహించునట్లు ఆయన తన వరములను కూడా వారికి ఉచితముగానే ఇస్తాడు.

మనము దేవుని కొరకు పవిత్రపర్చుకొని మన జీవితాలను ఆయన సేవ కొరకు సమర్పించుకొనిన యెడల ఆయనను సేవించుటకు అపరిమితమైన అవకాశములు మనకు లభిస్తాయి. "స్వార్థమును ప్రక్కన పెట్టి అతని హృదయము మీద పరిశుద్ధాత్మ పనిచేయునట్లు వాతావరణమును సృష్టించినపుడు మరియు దేవుని కొరకు పరిపూర్ణముగా తన జీవితమును సమర్పించుకున్నప్పుడు అటువంటి వారిని అపరిమితముగా దేవుడు తన సేవలో వినియోగించుకుంటాడు". ఎలెన్ జి వైట్, స్వస్థతా సువార్త పరిచర్య పుట 159.

– ఈ వారము పాఠములో మనకు ఆయన సేవలో అందుబాటులో ఉండే అపరిమితమైన అవకాశములను గూర్చియు, పరిశుద్ధాత్మ ద్వారా అనుగ్రహింపబడే వరములను గూర్చియు మనము చదువుకోబోవుచున్నాము.

–ఆగష్టు 8, సబ్బాతుదినమున ఈ వారము పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుడి.

ఆదివారం ఆగష్టు 2

## వేర్వేరు వరములు: సేవలో ఐక్యత

శిష్యులు ఒక్కొక్కరికి ఎంత విభిన్నముగా ఉండవారో మీరెప్పుడైనా ఆలోచించారా? వారి నేపథ్యము. వ్యక్తిత్వము, భావావేశములు మరియు వరములలో ఎంతో విభిన్నముగా ఉండెడివి. అయితే అటువంటి పరిస్థితి వలన సంఘమునకు ఎటువంటి నష్టము వాటిల్లలేదు. ఆ పరిస్థితి బలమును చేకూర్చినది. సుంకము వసూలు చేసే మత్తయి ఖచ్చితముగా నిర్దిష్టముగా మరియు యధార్థముగా అన్ని విషయాలను జాగ్రత్తగా పొందుపరిచాడు. అతనికి విభిన్నముగా పేతురు తరచుగా త్వరితముగా మాట్లాడేవాడు. అతనికి విభిన్నముగా పేతురు అత్యుత్సాహము చూపించేవాడు. మరియు ఆవేశముగా ప్రవర్తించేవాడు. అయితే పేతురులో స్వాభావికనాయకత్వ లక్షణాలు కూడా మెండుగా ఉండేవి. యోహాను సున్నితమైన హృదయముగలవాడైనను, దాపరికము లేకుండా మాట్లాడేవాడు. ఆంద్రెయ ఎక్కువగా ప్రజలతో ఉండేవాడు. తన పరిసరాలను గూర్చి శ్రద్ధ కలిగి యుండేవాడు. ఇతరుల యెడల దయ కలిగి యుండేవాడు. తోమా స్వాభావికముగా ప్రశ్నించే గుణము కలిగినవాడై యుండేవాడు. మరియు తరుచుగా అనుమానమును ప్రదర్శించేవాడు. ఈ విధముగా ప్రతి శిష్యుడు వాని వాని వ్యక్తిత్వమును బట్టి మరియు తలాంతులను బట్టి విభిన్నముగా ఉన్నప్పటికి దేవుడు వారిని తనను గూర్చి సాక్ష్యమిచ్చే పరిచర్యలో చాలా బలముగా వాడుకున్నాడు.

**1కొరింథి 12:12, 13, 18-22 చదువుడి. క్రీస్తు యొక్క దేహము అనబడే క్రైస్తవ సంఘములో విభిన్న వరములు కలిగిన మనుష్యుల యొక్క అవసరమును గురించి ఈ వాక్యముల ద్వారా ఏమి కనుగొనగలము?**

--------------------------------------------

--------------------------------------------

సేవ చేయుట కొరకు దేవుడు విభిన్న నేపథ్యముల నుండి, వేర్వేరు తలాంతులు మరియు సామర్థ్యములు కలిగిన వారిని ఆహ్వానించి వారికి కొన్ని ప్రత్యేకమైన వరములను ప్రసాదించుట కొరకు ఆనందిస్తాడు. ఒకే రీతిగా ఉన్న మనుష్యులతో క్రీస్తు యొక్క దేహమనబడే సంఘము నిర్మింపబడలేదు. వేర్వేరు తలాంతులతో కూడిన ప్రజలను ఒక క్రియాశీల గుంపుగా ఏర్పరచి వారిందరిని క్రీస్తు యొక్క ప్రేమ ద్వారా ఐక్యము చేసి లోకమునకు దేవుని యొక్క ప్రేమను, సత్యమును పంచుకొనే బాధ్యతను దేవుడు వారికి అప్పగించెను (రోమా 12:4; 1కొరింథి 12:12). క్రీస్తు యొక్క దేహములోని సభ్యులు వేర్వేరు తలాంతులు కలిగియున్నను వారిలో ప్రతి ఒక్కరు చాలా విలువైనవారే. ఆరోగ్యకరమైన విధముగా క్రీస్తు యొక్క దేహములో కళ్ళు, చెవులు మరియు ముక్కు అనే అవయవములకు వేర్వేరు విధులు ఉన్నప్పటికి అవి దేహమునకు అవసరమైనట్లు, క్రీస్తు దేహమనే సంఘమునకు వేర్వేరు వ్యక్తుల సేవలు అవసరమైయున్నవి (1కొరింథి 12:21,22).

మానవ శరీరమును జాగ్రత్తగా పరిశీలించిన యెడల చిన్న అవయవములైనను లేక చిన్న భాగములైనను వాటికి కూడా చాలా ప్రాముఖ్యమైన విధులు ఉంటాయి. కనురెప్ప వెంట్రుకలను చూడండి. నిజముగా అవి లేకుంటే ఏమవుతుందో ఎప్పుడైనా ఊహించారా?

దుమ్ము రేణువులు మన కంటి చూపును అడ్డుకొనుట ద్వారా అస్పష్టత కంటి చూపులో ఏర్పడుతుంది. కొన్ని సందర్భాలలో కన్ను పూర్తిగా దెబ్బతినే పరిస్థితి కూడా ఏర్పడవచ్చును. సంఘములో ఒక సభ్యుడు అతి సామాన్యముగా ఉన్నప్పటికి క్రీస్తు యొక్క దేహములో అతను కూడా ఒక ముఖ్య భాగమైయుంటాడు. అతనికి కూడా పరిశుద్ధాత్మ తన వరమును పంచి పెట్టును. అటువంటి వరాలన్నింటిని కలిపి దేవునికి ప్రతిష్టించినపుడు ప్రతి ఒక్కరు శాశ్వతమైన వ్యత్యాసమును చూపించగలరు.

**నీలో ఎంత గొప్ప తలాంతు ఉన్నను, సంఘములో ఇతరులకున్న తలాంతులతో పోల్చి చూచినపుడు నీలో లేనివి వారిలో ఉన్నవి ఏమిటి? నీవు నీకు చెందిన స్థానములో ఉండుటకు ఇది నీకెట్లు సహాయపడుతుంది?**

**సోమవారం** **ఆగష్టు 3**

## దేవుడు అన్ని మంచి వరములనిచ్చేవాడు

1కొరింథి 12:11, 18; ఎఫెసి 4:7,8 మరియు యాకోబు 1:17 ప్రకారము. ప్రతి వరమును కలుగజేయువాడు దేవుడే అనియు "శ్రేష్టమైన ప్రతి యీవియు తండ్రి యొద్దనుండి వచ్చును" అని గ్రహించగలము. ఆవిధముగా మనము చూచినప్పుడు మన వ్యక్తిత్వానికి సరిపడే పరిశుద్ధాత్మ వరములను ఆయన మనకు అనుగ్రహిస్తాడనియు మరియు ఆయన నామమును మహిమపర్చుటకు ఆయనను సేవించుటకు మన తలాంతులను ఆయన వినియోగించుకుంటాడనియు మనము నిస్సందేహముగ నమ్మవచ్చును.

**మార్కు 13:34 మరియు 1కొరింథి 12:11 చదువుడి. ఎవరికి దేవుడు పరిశుద్ధాత్మ వరములను అనుగ్రహిస్తాడు?**

ఈ విషయములో బైబిలు చాలా స్పష్టముగా ఉన్నది. ఇతరులతో సువార్తను పంచుకొనే విషయములో మనందరికి దేవుడు ఒక ప్రత్యేకమైన కార్యమును నియమించెను. ఒక ఇంటి యజమాని తన పనివారికందరికి ఎవరి పనులను వారికి అప్పగించి ఇంటిని జాగ్రత్తగా చూసుకొమ్మని చెప్పి వెళ్ళినట్లు యేసు ఒక ఉపమానములో చెప్పియున్నాడు (మార్కు 13:34). ప్రతి వ్యక్తికి ఒక పని అప్పగించబడెను. దైవ కార్యములు లేక సువార్త పరిచర్య చేయుట కొరకు పిలువబడిన వారందరికి ఎవరి పనిని వారికి అప్పగించి దానిని పూర్తి చేయుటకు దేవుడు ఆత్మీయ వరములను వారికి అనుగ్రహిస్తాడు. మన జీవితములను క్రీస్తుకు సమర్పించుకున్నపుడు మరియు బాప్తిస్మము పొందుట ద్వారా ఆయన దేహమైన సంఘములో సభ్యులముగా చేరినప్పుడు ఆ దేహమునకు సేవ చేయుటకు మరియు ఈ లోకమునకు సాక్ష్యమిచ్చుటకు పరిశుద్ధాత్మ పిలువబడిన వారందరికి వరములను అనుగ్రహించును.

1903 సం॥లో ఒక మనుష్యునికి దేవుడిచ్చిన వరములను తిరిగి ఆయన సేవకే వాటిని వాడమని ఎలెన్ జి వైట్ ఒక ఉత్తరము వ్రాసారు. మనమందరము దేవుని కుటుంబములోని సభ్యులము. గొప్పగానో లేక తక్కువగానో అందరికి దేవుడు తలాంతులను యిచ్చి వాటిని ఆయన సేవ కొరకు ఉపయోగించవలసిన బాధ్యత ఉన్నదని తెలియపర్చెను. మనకు ఇవ్వబడిన తలాంతు పెద్దదే కావచ్చు లేక చిన్నదే కావచ్చు. ఎటువంటిదైన దానిని మనము దేవుని సేవలో ఉపయోగించవలసియున్నాము. మరియు అదే సమయములో దేవుడు

ఇతరులకు అప్పగించిన వరములను బట్టి వారిని కూడా మనము గుర్తించవలసియున్నాము.

"ఎంత చిన్న భౌతికమైన, ఆజ్ఞ సంబంధమైన లేక ఆత్మీయమైన మూలధనమును మనము ఎన్నడు అగౌరవించకూడదు లేక చులకన చేయకూడదు" ఉత్తరము 260, డిశంబరు 2,1903.

**అపొ॥కార్య 10:36-38; మత్తయి 3:16, 17; అపొ॥కా 2:38-42 చదువుడి. బాప్తిస్మము యొద్ద చేసిన వాగ్దానమును గూర్చి ఈ వాక్యాలేమి బోధిస్తున్నవి?**

----------------------------------------------------

----------------------------------------------------

యేసు తాను బాప్తిస్మము పొందిన తరువాత ఈ లోకములో తన సువార్త పరిచర్యను ప్రారంభించుటకు అవసరమైన రీతిలో సిద్ధపడుటకు ఆయనను పరిశుద్ధాత్మతోను, శక్తితోను అభిషేకించినట్లు మనలో ప్రతి ఒక్కరికి మనము బాప్తిస్మము పొందే సమయములో పరిశుద్ధాత్మ అనుగ్రహింపబడుతుందని మనకు వాగ్దానము చేయబడెను. ఈ సందర్భముగా దేవుడు మనకిచ్చిన ఆత్మీయ వరములను ఆయన సంఘమునకు మరియు లోకమునకు దీవెనకరముగా ఉండునట్లు మనము వాటిని ఉపయోగిస్తామని దేవుడు ఆశతో ఎదురు చూస్తున్నాడు.

**మంగళవారం** **ఆగష్టు 4**

## ఆత్మీయ వరముల యొక్క ప్రయోజనాలు

**1కొరింథి 12:7; ఎఫెసి 4:11-16 చదువుడి. ప్రతి విశ్వాసికి దేవుడు ఎందు నిమిత్తమై ఆత్మీయ వరములను అనుగ్రహిస్తాడు? ఆ వరముల యొక్క ప్రయోజనములు ఏమిటి?**

----------------------------------------------------

----------------------------------------------------

ఆత్మీయ వరములు అనేక విధాలుగా ఉపయోగడతాయి. దేవుడు తన సువార్త పరిచర్య కొనసాగునట్లు ఆయన సంఘమును బలపర్చి పోషించుట కొరకు ఆయన వాటిని అనుగ్రహిస్తాడు. ఈ లోకములో దేవుని యొక్క సువార్త పరిచర్య సఫలమగునట్లు ఐక్యపర్చబడిన క్రైస్తవ సంఘము అభివృద్ధి చెందుట కొరకై ఆత్మీయ వరములను రూపొందించెను. దేవుడు తన సంఘమునకు అనుగ్రహించిన ఆత్మీయ వరములనుండి బైబిలు గ్రంథకర్తలు అనేక ఉదాహరణలను వారి వ్రాతలలో పొందుపరిచారు. అవేవనగా పరిచర్య చేయుటకు, సేవ చేయుటకు, ప్రకటించుటకు, బోధించుటకు, ప్రోత్సహించుటకు మరియు ధారాళముగా ఇచ్చుటకు అనే అంశాలకు ఈ ఆత్మీయ వరములు సహాయపడతాయి. ఇందులో ఇంకా కొన్ని ప్రత్యేక వరాలు కూడా పేర్కొనబడినవి. ఆతిథ్య మిచ్చేవరము, దయచూపించేవరము. సహాయము అందించే వరము మరియు సంతోషమును పంచుకొనే వరము వాటిని కొన్ని ఇక్కడ వ్రాయబడినను ఇంకా ఎక్కువ సమాచారమునకు రోమా 12; 1కొరింథి 12 చదువుడి.

ఆత్మీయ వరాలకును స్వాభావిక తలాంతులకును మధ్య ఉన్న సంబంధమును గూర్చి మీరు కొంత ఆశ్చర్యమును పొందవచ్చును. ఆత్మీయ వరములను నైతికమైన శక్తి ద్వారా అనుగ్రహింపబడిన లక్షణాలు వీటిని పరిశుద్ధాత్మ ప్రతి విశ్వాసికి వారి యొక్క సువార్త పరిచర్యలో, సంఘ సేవలోను మరియు ప్రపంచములో సేవ చేయుటకు ఉపయోగపడే

విధముగా అనుగ్రహిస్తాడు. ఇందులో కొన్ని స్వాభావికమైన తలాంతులు కూడా ఇమిడి ఉంటాయి. అయితే వాటిని క్రీస్తు సేవలో వాడబడినట్లు పరిశుద్ధాత్మ వాటిని పవిత్రీకరిస్తుంది. స్వాభావికమైన అన్ని తలాంతులు దేవుడనుగ్రహించినవే.

"ఉపమానములో పేర్కొనబడినట్లు ప్రత్యేక ఆత్మవరములు మాత్రమే తలాంతులుగా ఎంచుకొనకూడదు. వాటిలో ఇంకా అన్ని రకములైన బహుమతులు ఇచ్చుట, కానుకలు, విరాళము ఇచ్చుట వంటివి కొన్ని ప్రత్యేకమైన తలాంతులుగా ఉంటాయి. అవి కొన్ని స్వాభావికముగా ఒకరిలో ఉండొచ్చు లేక సంపాదించుకొనిన లక్షణమైనను కావచ్చు. అన్ని తలాంతులను మరియు వరములను క్రీస్తు యొక్క సేవలో ఉపయోగించుకొనవలసియున్నది. మనకనుగ్రహింపబడిన లేక ఉన్న వాటన్నిటితో మనము ఆయన సేవ కొరకు సమర్పించుకున్నప్పుడు మనము ఆయన శిష్యులుగా మార్పు చెందుతాము. అప్పుడు ఆ తలాంతులను మరియు వరములను పవిత్రపరచి వాటికి ప్రతిష్టను చేకూర్చి మన తోటి మానవాళికి దీవెనకరముగాను ఆయనకు మహిమకరముగా ఉండునట్లు ఉపయోగింపబడతాయి" – ఎలెన్ జి వైట్, క్రీస్తు యొక్క ఉపమాన పాఠములు, పుట 328.

మరియు దేవుడు ప్రకాశమానమైన కొన్ని వరములను అనగా ప్రవచనసార వరమును మరియు సంఘములో కొన్ని ప్రత్యేక వరములతో కూడిన కాపరులు, పెద్దలు మరియు ఉపాధ్యాయులు మొదలగు దేహమనే సంఘములో సేవలను నడిపించుటకు, పోషించుటకు, నూతనముగా ప్రారంభించుటకు క్రమపద్ధతిలో సమకూర్చబడుదురు లేక తర్ఫీదు చేయబడుదురు (ఎఫెసి 4:11, 12 చూడుడి) సంఘము యొక్క అధి నాయకత్వము ప్రతి విశ్వాసి కలిగియున్న ఆత్మీయ వరములను పరిశీలించి ఎవరికి ఎటువంటి ఆత్మీయ తలాంతులున్నవో కనుగొని వాటిని క్రీస్తు దేహమైన సంఘము యొక్క పురోభివృద్ధి కొరకు ఉపయోగించులాగున వారికి బోధించి తర్ఫీదు నివ్వాలి.

**ప్రజాస్వామ్య వాతావరణములోను మరియు అదే సమయములో సంఘమునకు దీవెనకరముగా ఉపయోగపడునట్లు మీరు కలిగియున్న సహజ తలాంతులు ఏమిటి?**

**బుధవారం** **ఆగష్టు 5**

## నీకున్న వరములను కనుగొనుట

**1కొరింథి 1:4-9ను 2కొరింథి 1:20-22తో పోల్చి చూడుడి. ప్రత్యేకించి క్రీస్తు యొక్క రెండవ రాకడకు ముందుగ దేవుడు అనుగ్రహిస్తానని వాగ్దానము చేసిన ఆత్మీయ వరములను గూర్చి ఈ వాక్యములు ఏమి బోధించుచున్నవి?**

\-----------------------------------------

\-----------------------------------------

మన ప్రభువు రెండవసారి తిరిగి వచ్చే సమయానికి కొంచెము ముందుగానే ఆయన సంఘము పరిశుద్ధాత్మ యొక్క వరములను ప్రత్యక్షముగా అగుపరచునని దేవుడు వాగ్దానము చేయుచున్నాడు. ఆయన చేసిన వాగ్దానములు నిశ్చయమైనవి మరియు నమ్మతగినవి. ఆయన మనలో ప్రతి వానికి అనుగ్రహించిన వరమును గూర్చి అర్థము చేసుకొనుటకు మరియు

మరియు ఆ విధముగా మనము ఉపయోగపడుటకు పరిశుద్ధాత్మను సాక్ష్యముగా మనకు ఇచ్చెను. వరములను అనుగ్రహించువాడు దేవుడు. ఆ దేవుడే పరిశుద్ధాత్మ ద్వారా వాటిని మనకు బయలుపర్చును.

**లూకా 11:13; యాకోబు 1:5 మరియు మత్తయి 7:7 చదువుడి. మనలో ఉన్న వరములను కనుగొనాలనే కోరిక మనకున్న యెడల మనలను ఏమి చేయమని ఆయన ఆహ్వానించుచున్నాడు?**

-----------------------------------------------

-----------------------------------------------

మనము ముందుగానే దేవునికి సమర్పించుకొని, ఆయన మనకు అనుగ్రహించిన వరములను మనకు బయలుపర్చమని ఆయనను వేడుకొనిన యెడల మనము ఆత్మ వరములను పొందుకుంటాము. మన స్వనీతి నుండి అహంభావము నుండి మన హృదయాలను ఖాళీ చేసుకున్నప్పుడు యేసును సేవించాలనేది మన ప్రాధాన్యత అయినపుడు మన కొరకు ఆయన సిద్దపర్చిన ఆత్మీయవరములతో ఆయన ఆత్మనింపును. “శిష్యులు ప్రార్ధన మరియు విశ్వాసముతో ఆయన సేవ కొరకు పరిపూర్ణముగా సమర్పించుకొనిన తరువాత పరిశుద్ధాత్ముని యొక్క కుమ్మరింపును వారు పొందారు. అటుతరువాత క్రీస్తు అనుచరులకు పరలోక సంబంధమైన విషయాలు అప్పగించబడెను. క్రీస్తునందు మనకు వరములు అనుగ్రహింపబడెను. అయితే మనము ఎప్పుడైతే దేవుని ఆత్మను అంగీకరిస్తామో అప్పుడు వాటిని మనము పొందుతాము” - ఎలెన్ జి వైట్, క్రీస్తు యొక్క ఉపమాన పాఠములు పుట 327.

కార్య సాధకమైన రీతిలో మనము ఆయన సేవను జరిగించు నిమిత్తము ఆధ్యాత్మిక వరముల లక్షణాలను (1కొరింథి 12:4-6 చూడుడి). దేవుడు మనకు అనుగ్రహించును. సువార్త విభాగములలో సేవ చేసేటప్పుడు మన వరములను తెలియజేయవచ్చును. మరియు మన వరములను ఉపయోగించుట ద్వారా ప్రత్యేకమైన సంఘటనలు లేక కార్యాలను నెరవేర్చగల్గుదుము. ఆధ్యాత్మిక వరములు పరిపూర్ణముగా అభివృద్ధి చెంది మన యొద్దకు రావు. ఏదో ఒక సేవా విభాగములో నిన్ను పరిశుద్ధాత్మ వినియోగించుకొనుచుండగా ఆయన నిన్ను ఆ ప్రత్యేకమైన సేవలో నీ తలాంతులను ఉపయోగించుకొనుట ద్వారా నీవు ఉపయోగపడునట్లు ప్రార్ధించుకొనవలెను.

**మీకు కలిగిన ప్రత్యేక వరములేమిటి? మరీ ముఖ్యముగా ప్రభువు సేవ కొరకు ఆ వరములను ఏవిధంగా అభివృద్ధి పర్చుకొనగలవు?**

## గురువారం — **ఆగష్టు 6**

## మన తలాంతులను వృద్ధి చేయుట

**మత్తయి 25:14-30లో వ్రాయబడిన ఉపమానములోని తలాంతులను గూర్చి చదువుడి. ఈ ఉదాహరణలో ఏ ప్రత్యేకమైన తలంపు నీకు కలిగినది? మొదటి ఇద్దరు సేవకులను దేవుడు ఎందుకు మెచ్చుకొనెను. చివరి సేవకుని ఎందుకు శిక్షించెను? మన తలాంతులను వినియోగించుకొనే విషయములో ఈ ఉపమానము మనకు ఏమి బోధించుచున్నది? ముఖ్యముగా మత్తయి 25:29ని పరిశీలించుడి.**

-----------------------------------------------

---

యజమాని తన సేవకులలో ప్రతి వానికి వారి యొక్క "సామర్థ్యమును బట్టి" తలాంతులను ఇచ్చెను (మత్తయి 25:15). ఒక్కొక్క వ్యక్తి వేర్వేరు మొత్తమును తీసుకున్నారు. ఒకడు ఐదు తలాంతులు, మరొకడు రెండు తలాంతులు ఇంకొకడు ఒక తలాంతును పొందియున్నారు. వారికివ్వబడిన తలాంతులను వారు నిర్ణయించుకొన్న ప్రకారము ఏవిధముగా ఉపయోగించాలి లేక ఎక్కడ పెట్టుబడి పెట్టాలో చేయవచ్చును. ఇక్కడ ఒక ప్రత్యేకమైన విషయమేమటంటే వారికివ్వబడిన తలాంతు వారి సొంతము కాదు. వేరే వారికి చెందిన తలాంతులు వారికివ్వబడినవి మరియు వారు వాటి యెడల బాధ్యులైయున్నారు.

వారికివ్వబడిన తలాంతులలో ఎవరివి విలువైనవి. ఎవరివి విలువలేనివని యజమాని చూడలేదు. అది ఆయన ఉద్దేశము కానే కాదు. ఒక్కొక్కరికి ఎన్ని తలాంతులు ఇవ్వబడినవి అనునది కూడా ఒక అంశము కాదు. వారికివ్వబడిన తలాంతులతో ఏమి చేసారనునదియే యజమాని దృష్టిలో ఉన్న విషయము. 2వ కొరింథి 8:12లో పౌలు ఈవిధముగా చెప్పుచున్నాడు. "మొదట ఒకడు సిద్ధమైన మనస్సు కలిగి యుంటే శక్తికి మించి కాదు గాని కలిమికొలదియే యిచ్చినది ప్రీతికరమగును" దేవుని దృష్టిలో నీకు ఎంత ఉన్నదని కాదు గాని, నీకు కలిగిన దానితో ఏమి చేయుచున్నావు? అనునది ప్రాముఖ్యమైన విషయము.

మొదటి ఇద్దరు సేవకులు వారికివ్వబడిన తలాంతులను ఎంతో నమ్మకముతో ఉపయోగించినందుకు వారిని దేవుడు దీవించాడు. వారి తలాంతులను ఉపయోగించుట ద్వారా అవి వృద్ధిచెందినవి. చెడ్డ దాసుడు తన యజమాని యిచ్చిన తలాంతును ఉపయోగించనందున అది వృద్ధి చెందలేదు. "ఇక్కడ పరలోక సంబంధమైన సత్యము కన్పించుచున్నది". మనము చేసే సేవ మనలను దేవునితోను, మనతోటి మానవులతోను సంబంధమును ఏర్పరచును" ఎలెన్ జి వైట్, క్రీస్తు యొక్క ఉపమాన పాఠములు, పుట 326. అపనమ్మకమైన దాసుడు అతనికివ్వబడిన సేవ చేసే అవకాశమును వృధాపర్చాడు మరియు చివరికి సేవ చేయగలిగే స్తోమతను కోల్పోయాడు.

దేవుడు మనకనుగ్రహించిన వరములను ఆయన నామ మహిమార్థమై వాటిని ఉపయోగించినప్పుడు అవి అభివృద్ధి చెందును. విశాలమగును. పెరుగును, దేవుడు నీకు అనుగ్రహించిన వరములను నీవు ఏవిధముగా కనుగొనగలవు? సువార్త పరిచర్యలో నీవెట్లు సేవ చేయాలని ఆయన కోరుకొనుచున్నాడో, నీకు బయలుపర్చమని వినయమనస్సుతో దేవునిని వేడుకొనవలసియున్నది. ఆయన నిన్ను ఏ విషయమై ప్రభావము చేస్తాడో ఆ పనికి నీవు లోబడి నీ శక్తి కొలది పనిచేయి. నీ తలాంతులను నీ సేవలో వినియోగించు కొనుచుండగా అది అభివృద్ధి చెందును. ఆయన సేవలో నీవు సంతృప్తిని కనుగొందువు.

ఈ ఉపమానమును నీ సొంత జీవితానికి అన్వయించుకొని దానిని గూర్చి ఆలోచించు. అది నీతి ఏమైనా చెప్పుచున్నదా? నీకు దేవుడనుగ్రహించిన వాటితో ఏమి చేస్తున్నావు? (నీవు ఏమి కలిగియున్నను అది దేవుడు నీకిచ్చిన వరముగానే గుర్తుంచుకో).

**శుక్రవారం** **ఆగస్టు 7**

## అదనపు అధ్యయనం

క్రీస్తు యొక్క ఉపమాన పాఠములలో నుండి "తలాంతులను" గూర్చి పుటలు 325-365 చదువుడి.

బైబిలు బోధన ప్రకారము ఆత్మీయ వరములను గూర్చి సరియైన రీతిలో అర్ధము చేసుకున్న యెడల సంఘములో అవి ఐకమత్యమును తీసుకొని వచ్చుటకు దోహదపడును. మనలో ప్రతి వారికి లభించే గుర్తింపు బహు విలువైనది. క్రీస్తు దేహమైన సంఘమును ఐక్యపర్చుటకు మనము అవసరమైన సభ్యులమైయున్నాము. క్రీస్తు యొక్క సువార్త పరిచర్యలో విజయము సాధించుటకు సంఘములోని ప్రతి సభ్యుడు అవసరమైయున్నాడు. సేవ చేయుటకు ప్రతి సభ్యునికి వరములు అనుగ్రహించబడెను.

యజమాని కొరకు, పనిచేయుట కొరకు ప్రతి వానికి అవకాశమున్నది. ఆయన దాసులలో ప్రతి వానికి ప్రత్యేక వరములు ఇవ్వబడినవి. ఒకనికి 5 తలాంతులు మరొకనికి రెండు తలాంతులు మరియు వేరొకనికి ఒక తలాంతు ఇవ్వబడినది. ప్రతి వ్యక్తికి అతనికున్న అనేక సామర్ధ్యములను బట్టి వారికి అనుగ్రహించబడెను. మనకున్నటువంటి యోగ్యతను బట్టి వివిధ విషయాలపై మనకు బాధ్యత అప్పగించబడెను. ఆయన వరములను పంచి పెట్టేటప్పుడు దేవుడు పక్షపాతముతో వ్యవహరించలేదు. తన దాసులకు ఉన్న సామర్థ్యమును బట్టి దేవుడు తలాంతులను పంచి పెట్టెను. మరియు వారి నుండి తిరిగి ఫలితములను పొందవలెనని కోరుచున్నాడు" – ఎలెన్ జి వైట్, సంఘమునకు సాక్ష్యములు, సంపుటి 2, పుట 282.

దేవుని మహిమ కొరకు ఆత్మ వరములు అనుగ్రహింపబడెను అని గుర్తు పెట్టుకోవాలి. మన స్వార్థము కొరకు వాటిని మనకు ఇవ్వలేదు. ఆయన సేవ ముందుకు కొనసాగుటకును మరియు ఆయన నామము హెచ్చింపబడుటకు దేవుడు తలాంతులను ఇచ్చెను.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. మనలో ప్రతి ఒక్కరు దేవుని యొద్ద నుండి తలాంతులను పొందిన వారమనే తలంపుపై ధ్యానించండి. ఇది మీ ప్రాంతీయ సంఘమునకు క్రియాశీలకముగా ఎట్లు ఉపయోగపడుతుంది? సంఘం సేవలో ప్రతి సభ్యుడు తన పాత్రను పోషించవలసియుందనే విషయము ఎటువంటి మార్పునకు దోహపడుతుంది?
2. ఇతరుల వరముల ద్వారా మీరే విధముగా ఆశీర్వదింపబడినారో అదే విషయాన్ని మీ సబ్బాతు బడి సభ్యులతో పంచుకోండి. నీ యొద్దనున్న ఆధ్యాత్మిక వరాలను నీ అంతట నీవు ఎట్లు కనుగొన్నావో మీ తరగతి సభ్యులతో పంచుకోండి. నీకేమి వరములున్నవని అనుకొనుచున్నావు. ఇతరులు ఆశీర్వదింపబడునట్లు వాటిని నీవెట్లు ఉపయోగించుచున్నావు?
3. మన యొద్ద ఉన్న వరములను లేక తలాంతులను ఉపయోగించినపుడు అవి వృద్ధి చెందునని ఈ పాఠములో మనము నేర్చుకొనియున్నాము. దేవుడనుగ్రహించిన వరములను ఆయన నామ మహిమార్థమై ఉపయోగించుట ద్వారా అవి విస్తరించినవి అని చెప్పుటకు ఉపయోగపడిన వరాలు ఏమిటి? దేవుడు నీకు అనుగ్రహించిన వరముల విషయమై నీవు ఎంత నమ్మకముగా పని చేసియున్నావు? వివరించు.

❖❖❖